బాధలకు గురవుతుంటారు. దుర్మార్గులు, నేరస్తులు ఈ ప్రపంచంలో చేసిన నేరాలకు-పాపాలకు; నష్టానికి బదులుగా, లాభాలు పొందుతున్నట్లు కూడా కనబడుతుంది. మంచివారికి తగిన బహుమతి. చెడ్డవారికి తగిన శిక్ష లభించే మరణానంతర పరలోక జీవితమే లేనట్లయితే ఇక న్యాయం లేనట్లే, దేవుడు మనిషికి బాధ్యతలను గుర్తు చేసే ఆత్మసాక్షితో సృష్టించడం, ప్రవక్తలను పంపి వారికి మార్గదర్శనమివ్వడంలో ఇక అర్థమే ఉండదు.

"కచ్చితంగా తూచేటటువంటి తరాజులను మేము ప్రళయంనాడు ఏర్పాటు చేస్తాము. ఏ వ్యక్తికైనా రవ్వంత అన్యాయం కూడా జరుగదు. ఎవరైనా ఆవగింజంత పనిని చేసి ఉన్నా, దానిని మేము ముందుకు తీసుకువస్తాము. లెక్క చూడటానికి మేమే చాలు (దివ్యఖుర్ఆన్ 21:47)

## కాల ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్న ఓ మిత్రమా మేలుకో

దైవం మానివునికి మాత్రమే ప్రసాదించిన మంచి చెడుల విచక్షణా జ్ఞానాన్ని వినియోగించుకుని ఆలోచించు. ఏ క్షణంలోనైనా ముగిసి పోయే జీవిత మర్మాన్ని తెలుసుకో....... కాలం చాలా విలువైనది. గడిచిన క్షణం తిరిగిరాదు. చేయవలసిన పనులు వదిలి. మన వెంటరాని వాటిని కూడబెట్టే పనుల్లో లీనం కావద్దు. ఈ జీవితాన్ని ప్రసాదించిన మహాప్రదాత అయిన దైవాన్ని గురించి తెలుసుకో........ ఆయన ఈ జీవితాన్ని ఎందుకు ఇచ్చాడో తెలుసుకో... మరణానంతరం పనికి వచ్చే సామాగ్రిని సమకూర్చుకో.

## పరలోకంలో 5 ప్రశ్నలు:

పరలోకంలో దేవుని సమక్షంలో మనం హాజరయినప్పుడు మనం ఎదుర్కోబోయే ప్రశ్నల గురించి చిట్టచివరి దైవప్రవక్త మహానీయ **ముహమ్మద్(స)వారు ఇలా తెలిపారు:**

1. నీకు లభించిన జీవితాన్ని ఏయే పనుల్లో వెచ్చించావు?
2. ధనాన్ని ఎలా సంపాదించావు?
3. సంపాదించిన సంపదను ఏయే మార్గాల్లో ఖర్చుచేశావు?
4. యవ్వనాన్ని ఏయే పనుల్లో వెచ్చించావు?
5. ఆర్జించిన జ్ఞానాన్ని ఎంత వరకు ఆచరణలో పెట్టావు?

ఆ ఘడియ రాకపూర్వమే మనం ఏం చేయాలో ముందుగానే అంతిమ దైవప్రవక్త ముహ్మద్(స)వారు ఇలా తెలిపారు:

## 5 విషయాలను 5 విషయాల కన్నా మేలైనవిగా భావించు:

**1. "ముసలితనానికి ముందు యవ్వనాన్ని మేలైనదిగా భావించు."**
ఎందుకంటే యవ్వనంలో ఉన్న శక్తి ముసలితనంలో ఉండదు. సత్కర్మలు చేయాలనుకున్నా చాలా వరకు చేయలేం.

**2. "అనారోగ్యానికి ముందు ఆరోగ్యాన్ని మేలైనదిగా భావించు."**
ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి పనులు చేయటంలో అలసత్వం చేయకు. ఇంకా ఎక్కువ మంచి పనులు చేసుకో.

**3. "లేమికి పూర్వమే కలిమిని మేలైనదిగా భావించు."**
ధనం ఉన్నప్పుడు మంచి పనులకై ఖర్చు చేయడానికి మనసు ఒప్పదు. కాలం కలిసిరాక, ఉన్నదంతా ఊడ్చుకుని పోయాక, అయ్యో! ధనం ఉన్నప్పుడు మంచి పనులకై ఖర్చు చేస్తే బాగుండేది అని బాధపడకు.

**4. "పనుల్లో బిజీ కాక ముందే తీరికను మేలైనదిగా భావించు."**
తీరిక సమయాల్లో పనికిరాని పనుల్లో కాలక్షేపం చేసి, ఇతర పనుల్లో బిజీ అయ్యాక, అరే! ఖాళీగా ఉన్నప్పుడే కొన్ని మంచి పనులు చేసుకుని ఉంటే బాగుండేది అని బాధపడకు.

**5. "మరణానికి ముందు జీవితాన్ని మేలైనదిగా భావించు."**
మరణించిన తరువాత చేసిన పనులకు సమాధానాలు చెప్పుకోవడం తప్ప మంచి పనులు చేసుకునే అవకాశం ఉండదు. అందుకే ఏ క్షణంలోనైనా ముగిసిపోయే జీవితాన్ని సదా మంచిపనుల్లో వెచ్చించుకుంటే మంచిది కదా!

ప్రియమిత్రులారా! ఆలోచించండి! కాలప్రవాహంలో పడి కొట్టుకుపోతున్న ఈ జీవితాన్ని, దీని వాస్తవికతను గురించి ఒక్కక్షణం ఆగి నిర్మలహృదయంతో ఆలోచించండి. ఏ క్షణంలోనైనా ముగిసిపోయే జీవిత మర్మాన్ని, మన నిజ సృష్టికర్తను గుర్తించి ఆయన చూపిన మార్గానికి అనుగుణంగా మన జీవితాలను తీర్చిదిద్దుకుందాం! రండి!




**మరిన్ని వివరాలకోసం సంప్రదించండి:**


IIC
ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
040 - 6832 7832 - Hyderabad

మౌలిక విషయాలు
తెలుసుకుందాం

040 - 6832 7832
Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో.

సృష్టిరాశుల్లో మంచి చెడుల విచక్షణా జ్ఞానం కలిగి ఉన్న అత్యుత్తమ జీవి మానవుడే. సృష్టిని గనుక పరిశీలిస్తే యావత్తు సృష్టి మనిషి కోసమే అనిపిస్తుంది.

కాని మన ఈ జీవన పయనం చాలా విచిత్రంగా ఉంటుంది. అంతా మన చేతుల్లోనే ఉన్నట్టుగా అనిపిస్తుంది. కానీ వాస్తవానికి ఏదీ మనం అనుకున్నట్లుగా సాగదు.తల్లి గర్భంలో ప్రాణం పోసుకున్న మనం, ఆ తొమ్మిది నెలల జీవితమే సర్వస్వం అనుకుంటాం. తొమ్మిది నెలల తరువాత ఈ లోకంలోకి రాగానే, “ఏదో కొత్త లోకంలోకి వచ్చానే” అని ఇక్కడ ఏం చేయాలో తెలియక కేర్.... కేర్.... అంటూ ఏడుస్తాం. తన చిన్నారి ఏడ్పు విన్న తల్లి తన చనుబాలు త్రాగమని నోటికి అందిస్తుంది. అప్పటి వరకు ఎర్రని రక్తంగా ఉన్న ఆ రొమ్ముల్లో ప్రపంచంలోనే అత్యంత బలవర్ధకమైన తెల్లని ఆహారంగా ఎలా మారిందో, ఎవరు మార్చారో ఆలోచించే తీరిక అటు అమ్మకు కాని ఇటు మనకు కాని లేదు. ఇవన్నీ యాంత్రికంగా జరిగి పోతుంటాయి. కాలంతో పాటు మెల్లిమెల్లిగా ఎదుగుతూ బాల్యం, యవ్వనం, ముసలితనం అనే మజిలీలు దాటుకుంటూ మృత్యువు ఒడిలోకి చేరి ముగిసిపోతుంది మన ఈ జీవితం.

> “ఓ మానవుడా! నీవు భారంగా, బలవంతంగా నీ ప్రభువును కలుసుకోబోతున్నావు.” (ఖుర్ఆన్ 84:6)

“ఓ మానవుడా! నీవు భారంగా, బలవంతంగా నీ ప్రభువును కలుసుకోబోతున్నావు.”అంటే ఏమీ లేని నిన్ను తల్లి గర్భంలో కంటికి కనిపించని సూక్ష్మమైన బిందువులను కలిపి తొమ్మిది నెలల కాలంలో అద్భుతమైన ఆకారంలో, ఆడ మగ అనే రెండు జాతులుగా మలచిన ఆ శక్తి వైపుకే, తిరిగి మరణమనే ముగింపుతో భారంగా, బలవంతంగా మనిషి వెళ్ళిపోతున్నాడు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఊహించని అభివృద్ధిని సాధించిన మనిషికి, ఈ చావు పుట్టుకల లక్ష్యాన్ని తెలుసుకొనే తీరికేలేదు, ఎంత విచారకరం! ఇదే విషయాన్ని మహోన్నతుడైన దైవం ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలుపుతున్నాడు: “ ఓ మానవుడా! పరమప్రదాత అయిన నీ ప్రభువును గురించి ఏ విషయం నిన్ను మోసంలో పడవేసింది?ఆయనే నిన్ను సృష్టించాడు, ఎలాంటి లోపం లేకుండా నిన్ను తీర్చిదిద్దాడు. నిన్ను తగిన రీతిలో పొందికగా రూపొందించాడు, తాను తలచిన ఆకారంలో నిన్ను క్రమబద్ధంగా మలిచాడు. ఎంత మాత్రంకాదు, (అసలు విషయం ఏమిటంటే) మీరు శిక్షా ప్రతిఫలాలు లేవని తిరస్కరిస్తున్నారు. కాని మీపై కాపలాదారులు నియమించబడి ఉన్నారు. మీ చర్యలను ఒక కంట కనిపెడుతూ ఉండే గౌరవనీయులైన లేఖకులు మీపై నియమించబడ్డారు. మీరు చేసే ప్రతి పనీ వారికి తెలుసు.

(ఖుర్ఆన్ 82:6-12)

కాలంతో పాటు కరిగిపోతూ తిరిగి మట్టిలో కలిసి కనుమరుగయ్యే ఈ జీవిత మర్మాన్ని వివరిస్తూ ఇస్లాం చెబుతున్న జీవిత సత్యం ఏమిటంటే.. మనకు లభించిన ఈ జీవిత గడువు ఒక పరీక్ష కోసం ఇవ్వబడింది. ఇక్కడ కొందరికి ధనాన్ని, మరికొందరికి బలాన్ని, అధికారాన్ని, జ్ఞానాన్ని ఇచ్చి దైవం పరీక్షిస్తున్నాడు. ఎవరైతే వారికి లభించిన ఈ దైవ వరాలను న్యాయంగా, ధర్మంగా సద్వినియోగం చేసుకుంటారో వారికి ముక్తి మోక్షాలతో కూడిన, శాశ్వతమైన స్వర్గజీవితం లభిస్తుంది. అలా కాకుండా తమ ఈ జీవితమే సర్వస్వం అనుకుంటూ ప్రాపంచిక భోగలాలసల వెంట పరుగులు తీస్తారో వారు, పరలోకంలో తమ సృష్టికర్తయిన దైవ సమక్షంలో హాజరయినప్పుడు, చేసిన ప్రతి పనికి సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది.

## ఖుర్ఆన్ గ్రంథంలో దైవం ఇలా తెలియపరుస్తున్నాడు:

“ప్రతి వ్యక్తీ తాను సంపాదించే దానికి తాకట్టుగా ఉంటాడు.”(ఖుర్ఆన్ 74:38) కాని మరణాన్ని మరచి రంగురంగుల ప్రాపంచిక భోగలాలసల మాయలో నిండా మునిగిపోయిన మనిషి ఏమను కుంటున్నాడంటే, “జీవితం అంటే కేవలం మన ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే, ఇక్కడే మరణం, ఇక్కడే జీవనం. కాలపరిభ్రమణం తప్ప, మనలను ఏదీ చంపలేదు”. (ఖుర్ఆన్ 45:24)

> “ప్రతి వ్యక్తీ తాను సంపాదించే దానికి తాకట్టుగా ఉంటాడు.” (ఖుర్ఆన్ 74:38)

## వీరు ఇలా అనుకోవడానికి కారణం ఏమిటంటే ....

“ప్రజలు ప్రాపంచిక జీవితపు బాహ్యరూపాన్ని మాత్రమే ఎరుగుదురు, పరలోకం గురించి వారు నిర్లక్ష్యానికి గురైఉన్నారు.” (30:7) బాగా తెలుసుకోండి, ఈ లౌకిక జీవితం ఒక ఆట, ఒక వినోదం, బాహ్య పటాటోపం, పరస్పర ప్రగల్భాలు పలకటం, సంపద, సంతానాల విషయంలో ఒకరిపై ఒకరు ఆధిక్యం పొందడానికి ప్రయత్నించటం తప్ప మరేమీ కాదు”.

కాని మిత్రమా! ఈ ప్రాపంచిక సిరిసంపదలు, అధికారం, మందీమార్బలం, మరణం నుంచి కాపాడుకునేందుకు ఏమాత్రమూ పనికి రావన్నది నగ్నసత్యం.

“ఇక మీరు గనుక ఎవరికీ బానిస కాకపోతే, ఈ అభిప్రాయంలో మీరు గనుక సత్యవంతులే అయితే, చనిపోయే వాడి ప్రాణం గొంతులోకి వచ్చినప్పుడు, అతడు చనిపోతున్నాడని మీరు కళ్ళారా చూస్తూ ఉంటారు, ఆ సమయంలో పోయే ప్రాణాన్ని మీరు తిరిగి ఎందుకు తీసుకురాలేరు?” (ఖుర్ఆన్ 56:83-85)

కాలంతోపాటు కరిగిపోతూ మరణంతో ముగింపు పలికే దిశగా పరుగులు తీస్తున్న ఈ ప్రాపంచిక జీవితంలో ఏంచేయాలో నేటికి 1450సం॥ క్రితమే చిట్టచివరి దైవప్రవక్త మహనీయ ముహమ్మద్ (వీరిపై దైవ శాంతి, శుభాలు కురియుగాక!) వారు తెలియపరిచారు.“ఈ రోజు ప్రపంచంలో ఆచరించే అవకాశం ఉంది. ఇక్కడ ఎవరినీ ప్రశ్నించడం జరుగదు. రేపు పరలోకంలో ప్రతి వ్యక్తి ప్రశ్నించబడతాడు, అక్కడ ఆచరణకు ఏ మాత్రమూ అవకాశం ఉండదు.”

> మనిషి ఈ ప్రపంచంలో నేను ఏదైనా చేయగలనని భావిస్తున్నాడు, కానీ మరణాన్ని ఒక్క క్షణం అటూ ఇటూ చేయలేకపోతున్నాడే??

ప్రియ మిత్రమా! జీవితం ఏ క్షణాన్నయినా ముగిసిపోతుంది. అసలు జీవితం మరణానంతరం మొదలవుతుంది. మహాకరుణామయుడైన దైవం ఈ విషయమై ముందుగానే మనకు అప్రమత్తం చేస్తున్నాడు: “వారు తమకు చేయబడిన హితోపదేశాన్ని విస్మరించినప్పుడు, మేము వారి కొరకు సకల భోగభాగ్యాల ద్వారాలను తెరిచాము. వారు తమకు ప్రసాదించబడిన అనుగ్రహాల ఆనందంలో నిమగ్నమై ఉండగా, అకస్మాత్తుగా మేము వారిని పట్టుకున్నాము. అప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే, వారు ప్రతి మేలు విషయంలో హతాశులయ్యారు.”

(ఖుర్ఆన్ 6:44)

## దేవుడు న్యాయాధీశుడు:

దేవుడు మానవులను సృష్టించి, వారి ఆచరణలకు వారినే బాధ్యులు చేశాడు. ఈ ప్రపంచంలో మనకు మంచివారు కష్టనష్టాలకు గురవ్వడం. దుర్మార్గులు జీవితంలో బాగా బతకడం కనబడుతుంది. దుర్మార్గుల చేతుల్లో అమాయకులు, నీతిగా - న్యాయంగా జీవితం గడిపేవారు,